## పోతే ఒక్కడిని... వస్తే పది మందిమి

- ప్రాణాలకు తెగించి తొమ్మిది మందిని కాపాడిన జేసీబీ డ్రైవర్
- సన్మానించిన ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి అజయ్

5




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 03 సెప్టెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# అండగా నిలిచేందుకే వచ్చా....

- ప్రాథమిక నష్ట అంచనా వ్యయం రూ.5,438 కోట్లు
- భారీ వర్షాలతో 16 మంది ప్రాణాలు కోల్పోయారు..
- మంత్రులు, అధికారులు బాగా పని చేశారు.
- ప్రతిపక్ష నేత మౌన ముద్ర ఎందుకు...?
- దోచుకున్న సొమ్ములో రూ.వెయ్యో.. రూ.2 వేల కోట్లో బాధితులకు సహాయం చేయండి
- మాకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదు...
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి..
- ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఖమ్మంలో పలు కాలనీల్లో పర్యటించి బాధితులకు ఓదార్పు



వనం నాగయ్య, కెరటం న్యూస్

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అండగా నిలిచేందుకే వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి తొలుత సూర్యాపేట జిల్లాకు చేరుకున్నారు. వరద నష్టాలపై మోతెలో సమీక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకన్ గూడెం వద్ద మిగతా 2లో..



## హోండా పై పొంగులేటి... స్కూటీలో ఆర్ ఆర్ ఆర్

- ఖమ్మం రూరల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

6



## ఇంటింటికీ నిత్యావసరాలు...

- బాధితుల చెంతకు కదిలిన ఎంపీ వద్దిరాజు
- వరద బాధితులను అక్కున చేర్చుకున్న
- ఎంపీ వద్దిరాజు రవన్న...

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన పెద్ద మనస్సును మరోసారి చాటుకున్నారు. గొప్ప దైవ భక్తుడిగా గుళ్లు, గోపురాల నిర్మాణాలు, పేద విద్యార్థుల



చదువులు, బనిరుపేదల పెళ్లిళ్లకు కొన్నేళ్లుగా చేయూతనందిస్తున్న సేవాభావం, అన్నదాతగా రవిచంద్రకు మిగతా 2లో..

## ప్రజలను ఆదుకోవటంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

- ముగ్గురు మంత్రులు ఉన్నా కదలని యంత్రాంగం
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

3



# అండగా నిలిచేందుకే వచ్చా....



(మొదటిపేజీ తరువాయి..)

పాలేరు కాలువ పొంగి రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. అనంతరం పాలేరు ఎడమ కాలువ గండి పడడంతో దానిని పరిశీలించారు. అక్కడి నుంచి ఖమ్మం చేరుకున్నారు. మున్నేరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన పోలేపల్లి, పెద్ద తండా, బొక్కలగడ్డ కాలనీలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు... భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రహదారులు, కాలువలు, చెరువులకు గండ్లు పడడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని... ప్రాథమికంగా రూ.5,438 కోట్ల ఆస్తి నష్టం వాటిలినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా వర్షాలు కురుస్తున్నాయని, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోనూ వర్షాలు పడుతున్నాయని సమాచారం అందిందిన్నారు. ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. కొద్దిగా తెరిపి ఇవ్వగానే పూర్తి స్థాయి నష్టం అంచనాలు వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**కంటిపై కునుకు లేకుండా...**

రెండు రోజుల క్రితం వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, డిజాస్టర్ రెస్పాన్స్ కమిషనర్, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని, కంటిపై కునుకు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం బాధితులకు కల్పించేందుకు స్వయంగా వచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు బాధతో ఉన్నారని ఈ సమయంలో పర్యటనకు వద్దని కొందరు సూచించారని, ప్రజలు బాధలో ఉన్నప్పుడే అండగా ఉండాలని, సంతోషంలో ఉన్నప్పుడు అవసరం లేదని చెప్పి తాను వచ్చానని చెప్పారు.. మున్నేరు వరద బాధితుల ఇళ్లను, వారిని చూసినప్పుడు కలిగిన నష్టాన్ని మాటల్లో చెప్పలేమని, తమకు ఊహ వచ్చిన తర్వాత ఇంత వర్షాన్ని, వరదను చూడలేదని 70-80 ఏళ్ల వృద్ధులు చెప్పారని సీఎం తెలిపారు. వాళ్లకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని, ఇంట్లో టీవీ, ఫ్రిజ్‌తో సహ



బియ్యం, పప్పులు, ఉప్పులు మొత్తం కోల్పోయారని, వారికి తక్షణ ఉపశమనం కింద రూ.పది వేల చొప్పున అందజేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

**విదేశాల్లో ఎంజాయ్ చేయండి... విమర్శలు మానండి...**

తమకు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి మంత్రులు, అధికారులు తాను ఊహించన దానికన్నా అద్భుతంగా పని చేస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్ధ రాత్రి దాటినా క్షేత్ర స్థాయిలో ఉన్నారని కితాబునిచ్చారు. మంత్రి ఉత్తమ్ ఢిల్లీ నుంచి హుటాహుటిన వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. పొరుగు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలు, తమ పార్టీకి చెందిన షర్మిల వర్ద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల్లోకి వెళుతున్నారని, ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటూ మౌన ముద్రలో ఉన్నారని, కేటీఆర్ స్నేహితులతో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ అమెరికాలో స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ క్షేత్రంలో ఉన్న తమ మంత్రులపై విమర్శలు చేయడం మానుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పర్యటించాలని తాను కోరానని, ప్రధాన ప్రతిపక్షం ఎందుకు కేంద్రాన్ని ఆ విషయం కోరదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**కల్వకుంట్ల కుటుంబం చిల్లిగవ్వ ఇవ్వదు...**

రాష్ట్రంలో వరద కష్టాలకు చలించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొంత సహాయం ప్రకటించారని, రూ.లక్షల కోట్లు సంపాదించిన కల్వకుంట్ల కుటుంబం మాత్రం చిల్లి గవ్వ సహాయం చేయరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.వెయ్యి కోట్లో.. రూ.2 వేల కోట్లో వరద సహాయ కింద ప్రకటించి తమ పాపాలకు ప్రాయశ్చితం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు...

**తీరు మార్చుకోకపోతే కష్టం...**

వరదలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు శుభ్రత చర్యలు చేపట్టాలని, వైద్యారోగ్య శాఖాధికారులు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, ఎకరా పంట నష్టానికి రూ.పది వేలు, పాడి పశువులకు రూ.50 వేలు, మేకలు, గొర్రెలు చనిపోతే రూ.5 వేల చొప్పున పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి శాఖలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని, తాము ఆ విధులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మీడియా కూడా నిజమైన సమస్యలను వెలికితీసి చూపాలని ముఖ్యమంత్రి కోరారు. కొన్ని పార్టీలకు చెందిన పత్రికలు, టీవీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని మీడియా అని తాము అనుకోవడం లేదన్నారు. వారు తీరుమార్చుకోవాలని లేకుంటే, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో తీర్పులే వారి పార్టీలకు భవిష్యత్‌లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ నిత్యావసరాలు...



(మొదటిపేజీ తరువాయి..)

సమాజంలో మంచి పేరున్న విషయం తెలిసిందే. ఖమ్మం నగరంలో మున్నేరు వరద బాధితులను సోమవారం పరామర్శించిన ఎంపీ వద్దిరాజు సాయంత్రం వారికి నిత్యావసరాలు అందించారు. వరద



వల్ల బాగా నష్టం వాటిల్లిన 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్, 47వ డివిజన్ బొక్కలగడ్డ, 46వ డివిజన్ జూబ్లీపుర వాసులకు ఎంపీ రవిచంద్ర బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, ఆలుగడ్డలు, మంచి నూనె, ఉప్పు ప్యాకెట్స్, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం బురహాన్ పురం ఎంపీ వద్దిరాజు నివాసంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు వేములపల్లి వెంకటేశ్వరరావు, గుండ్లపల్లి శేషగిరిరావు, మాటేటి నాగేశ్వరరావు, తోట రమేష్, సెల్వం జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు. బాధితులకు అందించే నిత్యావసరాలను ప్యాకింగ్ చేయడంలో ఎంపీ రవిచంద్రకు ఆయన చిరకాల అభిమానులు వెంపటి ఉపేందర్, సుంకర చిరంజీవి, నానబాల హరీష్,ఆకుల సాయి,గుమ్మడవెల్లి హరీష్,మద్దెల భానుప్రతాప్,వారాల గణేష్,అరుణ్ నాయక్,చరణ్, సాయికుమార్,కార్యాలయ సిబ్బంది సహకరించారు. ఈ నిత్యావసరాలను ఆ యా డివిజన్ల కార్పోరేటర్లు తోట గోవిందమ్మ రామారావు,మాటేటి అరుణ నాగేశ్వరరావు,కన్నం వైష్ణవి ప్రసన్నలు బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.



## అధికారుల నిర్లక్ష్యమే భారీ నష్టానికి కారణం

- ప్రతి ఇంటికి లక్ష రూపాయల తక్షణ సాయం అందించాలి
- సిపిఐ నేత భాగం హేమంతరావు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

అధికారుల నిర్లక్ష్యం అంచనా వేయడంలో వైఫల్యం ఖమ్మం నగరంతో పాటు మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీగా నష్ట పోయేందుకు కారణమైందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. 30, 31 తేదీలలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ పలుమార్లు హెచ్చరించిన మున్నేరు ప్రభావిత ప్రాంతాలలో కార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని తెలిసి కూడా ప్రజలను అప్రమత్తం చేయలేదని హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సహా సిరీల బృందం పలు ప్రాంతాలలో పర్యటించింది. వెంకటేశ్వర నగర్. బొక్కలగడ్డ, సూరీ నగర్, పంపింగ్ వెల్లు, ప్రకాష్ నగర్, జలగు నగర్, నాయుడు పేట, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, కన్నితండా ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేయకపోవడం వల్ల వరద రావడంతో కట్టు బట్టలతో డ్డు పడితే బయటకు వచ్చారని కనీసం చేతికి అందే పోదన్న కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు అనేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గాటి వెంకటేశ్వరరావు, తోట రామానే మే శ్రీనివాసరావు జిల్లా సమితి సభ్యులు యానారెడ్డి నూనె ధర్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యద ఇ ఇటికాల రామకృష్ణ భూద్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ రవన్న...

- ఎంపీ వద్దిరాజుని అభినందించిన కేటీఆర్



KTR
@KTRBRS

My compliments to our Khammam leaders Former Minister @AjayPuvvada Garu MP @vaddirajumprs Garu @RakeshReddyBRS Garu who've been making tireless efforts to reach out to the distressed people and providing them with immediate assistance and support

They've organised temporary relief camps with sufficient Food and Water

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** వరద బాధితులకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి లను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ట్విట్టర్ వేదికగా అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు ప్రజలకు, వరద బాధితులకు అండగా ఉంటూ సహాయ చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



# ప్రజలను ఆదుకోవటంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వరదల నుండి ప్రజలను కాపాడటంలో జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం నాడు సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ముగ్గురు క్యాబినెట్ మంత్రులు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం కదల లేదన్నారు. ఖమ్మం చరిత్రలో ఎన్నడూ లేనంతగా వరదలు ముంచెత్తడం ఒక రికార్డు అయితే, అధికార యంత్రాంగం వైఫల్యం మరొక రికార్డు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో పైనుండి వస్తున్న మున్నేరు వరద ప్రవాహాన్ని,



వర్షపాతం తీవ్రతను తెలుసు కోలేకపోవటం, గత మూడు రోజులుగా వాతావరణ శాఖ అనేక హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవడంలో, జిల్లా కేంద్రంలో హెలికాప్టర్ను, ఎన్.డి.ఆర్.ఎఫ్. ఫోర్సును అందుబాటులో ఉంచలేదన్నారు.

**ప్రజలను ఆదుకోవటంలో సిపిఎం కార్యకర్తలు**

వరదలు ముంచెత్తిన వెంటనే సిపిఎం కార్యకర్తలు నాయకులు అనేక ప్రాంతాల్లో ప్రజలను బయటకు తీసుకురావడంలో ఎంతో శ్రమించారని చెప్పారు. సిపిఎం కార్యాలయాలను నిర్వాసిత కేంద్రాలుగా ఉపయోగించుకోమని సిపిఎం జిల్లా కమిటీ జిల్లా అధికారులకు తెలిపిందన్నారు. ముంపుకు గురైన వారిని పార్టీ కార్యాలయానికి తరలించి వారికి వసతి భోజనాలు, కప్పుకోవడానికి దుప్పట్లు కొనిచ్చామని, దాతల సహాయంతో అనేక ప్రాంతాల్లో సుమారు 4000 భోజనాలు అందించామని నున్నా తెలిపారు. సహాయ కార్యక్రమాలలో పాల్గొన్న వారికి అభినందనలు, సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై విక్రం పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని వదిలేస్తారా..?

- వరదబాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం....
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫైర్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పుట్టెడు దుఃఖంతో ఉన్న ప్రజల్ని ఆదుకునేందుకు సహాయక చర్యలు మరింత ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.తక్షణ సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని వరద బాధితులు ఆక్రోశంతో ఉన్నారన్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి మున్నేరు వరద ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సోమవారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్లో విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు తమ బీఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి ప్రజల్ని కాపాడే వాళ్లమన్నారు. హెలికాప్టర్ ను వెంటనే రంగంలోకి దింపే వాళ్లమని, ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకునే





వాళ్లమని ఎంపీ రవిచంద్ర వివరించారు. ముంపు ప్రాంతాలలో తిరిగినప్పుడు బాధితుల కష్టాలు, వారికి జరిగిన నష్టాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్నామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో మున్నేరు ఉగ్రరూపం దాల్చిందని, గతేడాది వరద వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో తాను, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ తదితర పెద్దలతో పాటు కలిసి వరద శాశ్వత నివారణకు కరకట్ట నిర్మాణానికి 690కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ముంపునకు గురైన ప్రాంతాలలో ఇండ్లు బురదతో నిండి ఉన్నాయని, పాములు తిరుగాడుతున్నాయని, సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. వరద కారణంగా ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది మందికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు 25లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. అదేవిధంగా వరదలో కొట్టుకుపోయి అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మృతి చెందడం తీవ్ర బాధాకరమన్నారు.ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువ శాస్త్రవేత్త అశ్విని అకాల మృతి దురదృష్టకరమన్నారు. ఆమె కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు తక్షణ సహాయం కింద 2లక్షలు, నిత్యావసర వస్తువులు అందజేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహాయక చర్యల్లో బీఆర్ఎస్ శ్రేణులు చురుగ్గా పని చేస్తున్నాయన్నారు. విష జ్వరాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ వద్దిరాజు ప్రభుత్వానికి సలహానిచ్చారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, బమ్మెర రాంమూర్తి, శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, తోట వీరభద్రం, గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



## వరదలకు బలైన యువ శాస్త్రవేత్త అశ్విని కుటుంబాన్ని ఓదార్చిన ఎంపీ వద్దిరాజు

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇక్రిశాట్ యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ వరదల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా కారేపల్లి (సింగరేణి) మండలం గంగారాం తండా లోని ఇంటికి ఎంపీ రవిచంద్ర సోమవారం సాయంత్రం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న అశ్విని వరదల్లో కొట్టుకుపోయి మృత్యువాత పడడం తీవ్ర బాధాకరమన్నారు. ఎంపీ రవిచంద్ర అశ్విని అన్న అశోక్ ను ఓదార్చారు, తల్లి నేజీని పరామర్శించారు, తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఇక్రిశాట్ అధికారులతో మాట్లాడి అశ్విని కుటుంబానికి మరింత చేయూత అందిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు, ఈ సందర్భంగా ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు రమేష్ తదితరులు ఉన్నారు.

# అండగా మేమున్నాం ధైర్యంగా ఉండండి

■ వరద బాధితులకు ఎంపీ వద్దిరాజు రవన్న భరోసా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మున్నేరు వరదలకు సర్వం కోల్పోయిన ఖమ్మంలోని వరద బాధితుల కన్నీరు తుడిచేందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వాయు వేగంతో కదిలొచ్చారు. ఢిల్లీ నుంచి సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో దిగి నేరుగా హూటాహుటిన ఖమ్మం చేరుకున్నారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మున్నేరు బాధితుల కన్నీరు తుడిచేందుకు సోమవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఢిల్లీలో ఉన్న ఆయన మున్నేరు వరద ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలుసుకుని వారి కన్నీరు తుడిచేందుకు సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో దిగి హూటాహుటిన నేరుగా ఖమ్మం చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర తొలుత వెంకటేశ్వర నగర్ వెళ్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు, స్థానిక కార్పోరేటర్ తోట గోవిందమ్మ తదితర



ప్రముఖులతో కలిసి వరద బాధితులను పరామర్శించారు.వరద కారణంగా ఇళ్లలో సర్వస్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న



ఎస్ కే రఫీ,ఆ బజారులో ఉన్న కుటుంబాలను ఓదార్చారు.ఆ తర్వాత



కాల్వొడ్డు బొక్కల గడ్డలో ఎంపీ రవిచంద్ర కాలినడకన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ,పడగాల నాగరాజు, తోట వీరభద్రం,మాటేటి నాగేశ్వరరావులతో కలిసి వరద బారిన పడిన వారిని పరామర్శించారు, తాము అండగా ఉంటామని భరోసానిచ్చారు.వారంతా ప్రకాష్ నగర్ చేరుకుని ముంపు ప్రాంతాలు, మున్నేరు పరిసరాలను పరిశీలించారు.వరదలో చిక్కుకుని ఇండ్లలో బిక్కుబిక్కుమంటూ ఉన్న పలువురిని కాపాడి పునరావాస కేంద్రానికి చేర్చిన స్థానికుడు ఎరబడి నర్సింహారావును ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి అభినందించారు.

## వరద బాధితులకు అండగా డా.నియాజ్ ఫర్హత్ దంపతులు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** వరదబాధితుల కన్నీరు తుడిచేందుకు, ఆపన్న హస్తం అందించేందుకు పలువురు ప్రముఖులు మానవత్వం చూపుతున్నారు. రెండు రోజులుగా కురిసిన కుండపోత వర్షానికి మున్నేరు ఉప్పొంగి సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఖమ్మంలోని మెడిషైన్ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ నియాజ్ ఫర్హత్ దంపతులు వరద బాధితులకు అండగా నిలిచారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఇండ్లు నీట మునిగి కట్టు బట్టలతో బయటపడిన వరద బాధితులకు డాక్టర్ నియాజ్ దంపతులు భోజనం ఏర్పాటు చేశారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు లారీలో పెద్ద ఎత్తున భోజనాన్ని తరలించి వరద బాధితుల కన్నీరు తుడిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో అండగా ఉంటామని తమ వంతుగా ప్రజలకు సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటామని వారు తెలిపారు. ప్రధానంగా వరద బాధితులు ఆందోళన చెందవద్దని రాబోవు రోజుల్లో మళ్లీ వరదలు వచ్చే అవకాశం ఉందని మరింత జాగ్రత్తగా ఉండాలని ఫర్ హత్ సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం లోని పలు ప్రాంతాల్లో వరద బాధితులను కలుసుకొని అన్నదానం మందులు ఉచితంగా అందజేశారు. ఖమ్మం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల అవసరాలు తెలుసుకుని జలగం నగర్ ప్రాంత వాసులకు అన్నదానం చేస్తున్న మెడి షైన్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ నియాజ్ ఫర్హత్ మరియు డాక్టర్ షమా ఫిర్దౌస్ దంపతులకు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరదబాధితులకు పువ్వాడ ఫౌండేషన్ చేయూత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం మున్నేరు వరద బాధితులకు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. వరద బాధితులకు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ... పదవి లేకపోయిన పువ్వాడ అండగా ఉన్నాడు అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పంపిణీ చేసిన వారిలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ రుద్రాగని శ్రీదేవి, ముక్కాల కమల, నాయకులు ఆర్జేసి కృష్ణ,కూరకుల నాగభూషణం, ఎర్ర అప్పారావు, రుద్రాగని ఉపేందర్, తోట వీరభద్రం, అల్లం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవాలి

■ సీఎం రేవంత్ రెడ్డికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి

■ పూర్తిగా మునిగి దెబ్బతిన్న గృహాలకు మూడు లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలి

■ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు నగరాన్ని ముంచెత్తాయి. నగరంతో సహా జిల్లాలో సుమారు పదివేల కుటుంబాలు నష్టపోయాయి నగరంలో వేలాదిమంది గృహాలు పూర్తిగా మునిగిపోయి కట్టు బట్టలతో మిగిలినారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయి. సర్వం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిగా మునిగి దెబ్బతిన్న గృహాలకు మూడు లక్షల పరిహారం ఇవ్వాలని. పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని. వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 20,000 నష్టపరిహారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు బీజేపీ నేత తాండ్ర అన్నదానం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** వరద బాధితులకు ఆసరాగా ఖమ్మం పార్లమెంట్ పోటీ చేసిన బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ ఆధ్వర్యంలో అన్న వితరణ, అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం పట్టణ శ్రేణులు జిల్లా అధికార ప్రతినిధి వీరవేల్లి రాజేష్ గుప్తా, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం,త్రీ టౌన్ ప్రెసిడెంట్ కొనతం లక్ష్మీ నారాయణ,పాలెపు రాము,వెలిశాల వెంకీ పాల్గొని వరద బాధిత ప్రాంతాలైన బోక్కల గడ్డ,మోతినగర్, మంచికంటి నగర్, జూబ్లీపురా,తదితర ప్రాంతాల్లో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.

## వరద బాధితులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ

### సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మంలో గత 3 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నిరాశ్రయులైన బాధితులకు వంకాయలపాటి వెంకయ్య చౌదరి (వివిసి) ట్రస్ట్ మరియు సిపిఎం ఆధ్వర్యంలో వివిసి మేనేజర్లు వెంకన్న, కిరణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు నగరంలోని ముస్తాఫానగర్, రోడ్ నెం.10లో వరద బాధితులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిసి ట్రస్ట్ గత అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుందని, నేడు నగరంలో సుమారు 1000 మంది వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా రోగులకు ఉచిత వైద్యం అందించడం, మందులు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా వివిసి ఇలాంటి సామాజిక సేవలు ఇంకా కొనసాగించి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.జబ్బార్, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, ఎస్.కె.బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మధిరలోని ముప్పు ప్రాంతాలను పర్యటించిన

### బిఆర్ఎస్ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :**మధిర లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలదిగ్బంధంలో ఉన్న ప్రాంతాలను సందర్శించి వరద ఉధృతను పరిశీలించారు. వరద వల్ల ఆస్తి నష్టం ప్రాణనాష్టం జరిగిన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు మధిర సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణ ప్రసాద్, మొండితోక జయాకర్, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు , వాసిరెడ్డి నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కోటారు రాఘవరావు, బాణాల శంకరాచారి , గద్దల స్వామి, అబ్బూరి రామన్, నాగ బాబు,అబ్దుల్ కురిష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతే ఒక్కడిని... వస్తే పది మందిమి

- **ప్రాణాలకు తెగించి తొమ్మిది మందిని కాపాడిన జేసీబీ డ్రైవర్**
- **సన్మానించిన ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి అజయ్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** 9 మంది సామాన్యులు ఖమ్మం మున్నేరు వరదలో చిక్కుకున్నారు... తాము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు పైగా మంత్రులు తమను కాపాడుతారని నమ్మకంతో ఎదురు చూశారు. హెలికాప్టర్ ద్వారా వాళ్ళను రక్షించాలని స్థానిక ప్రజలు ఆ ప్రజా ప్రతినిధులను వేడుకున్నారు... ఐనా స్పందన లేదు.. సమయం గడిచిపోతుంది అప్పటికే 13 గంటలు అయింది.... వరద ఉధృతి అంతకంతా పెరుగుకుంటూ పోతుంద. వాగులో ఇరుకున్న ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ ప్రభుత్వాన్ని మంత్రులను నమ్ముకుంటే లాభం లేదని స్థానికులు ఆ భగవంతుని మీద భారం వేసి ఎదురు చూస్తున్న సమయంలో.. అప్పుడు వచ్చాడు ఒక జేసిబి డ్రైవర్. పోతే నేను ఒక్కడిని..





వస్తే మేము పది మంది అంటూ ప్రాణాలకు తెగించి జేసిబితో వెళ్ళాడు ఆ సామాన్య



డ్రైవర్. అన్నట్లే మున్నేరు వరదలో చిక్కుకున్న 9 మందిని తన ప్రాణాలకు తెగించి కాపాడాడు. కెసిఆర్ పాలనలో వరదలు వచ్చినా అప్పటి ప్రభుత్వం రెండు మూడు రోజులకు ముందే ప్రజలను అప్రమత్తం చేసేదని. ప్రజలకు ఇలాంటి కఠిన పరిస్థితి ఎదురైనప్పుడు యుద్ధ ప్రాదికన స్పందించేదని... ఇప్పుడు జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా ఉపయోగ పడలేదని తమ బాధను వెల్లగక్కారు. ఆ 9 మందిని కాపాడిన జేసిబి డ్రైవర్ ను బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి అజయ్ గారు స్వయంగా కలిసి అభినందించారు. ముంపు బాధితులను పరామర్శించారు.

# వరదబాధితులకు ఐఎంఏ అన్నదానం




**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలో మున్నేరు వరదలకు నిలువ నీడ లేక నిరాశ్రయులుగా మారి దిక్కుతోచని స్థితిలో ఉన్న వందలాది మందికి అన్నదానం చేసిన ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మానవత్వాన్ని చాటుకుంది. ఎన్నో ఏళ్ళుగా వరదలు వచ్చిన ప్రతిసారి, జిల్లా ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సందర్భాలలో కష్టకాలంలో తమదైన శైలిలో సాయం చేసేందుకు ముందు వరుసలో ఉండే ఖమ్మం జిల్లా ప్రైవేటు వైద్యులు ఐఎంఏ ద్వారా అండగా నిలుస్తున్నారు. తాజాగా రెండు రోజులుగా కుండపోత వానతో ఇండల్లో నీరు చేరి నిరాశ్రయులుగా మారిన వందలాదిమందికి ఖమ్మం ఐఎంఏ ఆపన్న హస్తం అందించింది. తొలుత ఆదివారం రాత్రి ఖమ్మం రైల్వే స్టేషన్ లో నిలిచిపోయిన పలు ఎక్స్ ప్రెస్ రైళ్లలో ఖమ్మం ఐఎంఏ వైద్యులు ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు, మందులు, వాటర్ బాటిల్ సహా అల్పాహారం అందించారు. సోమవారం ఉదయం ఖమ్మం లోని ప్రకాష్ నగర్, కరుణగిరి తదితర ప్రాంతాల్లో మున్నేరు వరద తాకిడికి ఇబ్బందుల్లో ఉన్న సుమారు వెయ్యి మందికి పైగా వరద బాధితులకు భోజనం, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ బాధ్యులు మాట్లాడుతూ... కష్టాల్లో



ఉన్నప్పుడు బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, కార్పొరేటర్ బీసీ క్లెమెంట్, ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే జగదీష్ బాబు, ఐఎంఏ బాధ్యులు డా. భాగం కిషన్ రావు, డా. ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ కే గురునాధరావు, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డా. బొల్లి కొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ వీ వీ కిషోర్ బాబు, డాక్టర్ సతీష్, డాక్టర్ యలముడి కావ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేమున్నాం...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

వరద విపత్తుల వల్ల నష్టపోయిన ప్రజలు ఆందోళన చెందవద్దు మనది ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం మర్చిపోయినా గత పాలకులు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసే విధంగా విమర్శించడం తగదని భట్టి విక్రమార్క అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రి మండలి సభ్యులందరూ రెండు రోజులుగా రోడ్లమీద ఉండి సహాయక చర్యలు చేపట్టడం వల్లే ఇంత పెద్ద విపత్తును అధిగమించాం. భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్టుగా ఉండటం వల్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ముందస్తు అప్రమత్తం చేయడం వల్ల ఇంత పెద్ద ఉపద్రవం వచ్చినప్పటికీ పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రెండు రోజులుగా పరిస్థితి ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ హైదరాబాద్ కేంద్రంగా ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రులకు సూచనలు సలహాలు ఇస్తూ





అధికారులకు ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ చేయడం వల్ల పెద్ద ఎత్తున నష్టం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది.రాష్ట్రంలో సంభవించిన ఈ విపత్తు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల కోసం తపించే ప్రజా ప్రభుత్వం ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశామన్నారు. నిరాశ్రయులకు నిత్యవసర సరుకులు పంపిణీ, వరద నీటితో మునిగిన ఇండ్లకు 10 వేల నగదు ఇస్తామన్నారు. వరదలు తగ్గిన తర్వాత నష్టం అంచనా వేయాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశాం అధికారుల నివేదిక రాగానే పరిహారం ఇచ్చి సంబంధిత బాధితులను ప్రభుత్వ ఆదుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.చెట్లు కూలి విద్యుత్ వైర్లు తెగి, సబ్ స్టేషన్ లు నీటమునిగి, విద్యుత్ స్తంభాలు విరిగి ప్రజలు చీకట్లో ఉండకూడదని విద్యుత్ అంతరాయం లేకుండా ప్రాణాలను పణంగా పెట్టి అర్ధరాత్రులు కూడా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి వెలుగుల పంచిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఖమ్మంలో మున్నేరు ఇంత పెద్ద ఉప్పొంగడం నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చూడలేదు. వరదల వల్ల మధిర నియోజకవర్గంలో రాకపోకలు బంద్ అయిన దుష్టాంతం కొన్ని దశాబ్దాలుగా చూడలేదన్నారు. ఊహించని విధంగా భారీగా వర్షాలు కురిసాయి. ఈ ఉపద్రవం వల్ల మున్నేరు ఉప్పొంగడం వల్ల నిన్న ఖమ్మంలో 9 మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు విశాఖపట్నం నెవల్ బేస్ డిఫెన్స్ అధికారులతో మాట్లాడి హెలికాప్టర్ తెప్పించడానికి ప్రయత్నించినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారిని రక్షించుకున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# వరదబాధితులకు అండగా తాండ్ర వినోదన్న యువసేన

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం నగరంలోని మున్నేరు పరివాహక ప్రాంతం మొత్తం ముంపునకు గురైన కారణంగా వరద బాధితులకు తాండ్ర వినోద్ రావు నాయకత్వంలోని బీజేపీ కార్యకర్తలు, మరియు వినోదన్నా యువసేన కార్యకర్తలు సుమారు 800 మందికి ఉదయం నుంచి దాన్వాయి గూడెం, నయాబజార్ పరివాహక ప్రాంతాల్లో నిర్వాసితులైన ప్రజలకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగినది. కనీవినీ ఎరుగని రీతిలో మున్నేరు వరదతో కొన్ని వేల కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని, వారిని ఆదుకోవాలని ఈ ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నామని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు తాండ్ర వినోద్ అన్న యువసేన కార్యకర్తలు పేర్కొన్నారు, అనేక వేల మంది కట్టుబట్టలతో బయటికి వచ్చారని వాళ్ళ ఇల్లు అన్ని జలమయమైనాయని ప్రభుత్వం వెంటనే వరద బాధితులను ఆదుకోవాలని తక్షణమే వారికి ఆర్థిక సహాయం చేసి వారి



కుటుంబాల్ని కాపాడాలని అన్నారు బాధితుతో మాట్లాడితే వాళ్ళ కళ్ళవెంట నీళ్లు కారుతున్నాయని, వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదని, ఎంత చేసినా వారిని ఆదుకోలేమని, ప్రభుత్వం తక్షణమే వరద బాధితులకు సహాయం చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది. గత సంవ్సరం కూడా మున్నేరు ముంచెత్తిన ఇప్పటికీ ప్రభుత్వ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నదని అన్నారు, ఇకనైనా ప్రభుత్వ మున్నేరు వాగుకు వరద తాకిడి లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ప్రభుత్వాన్ని డైమండ్ చేశారు. ఈ ఆహార పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిదులు వీరవెల్లి రాజేష్, మారుతి వీర భద్ర ప్రసాద్, బిజెపి నాయకులు ఏపురి నాగేశ్వర్ రావు, వాళ్లాల రమేష్, కందుల శ్రీ కృష్ణ సూరి విష్ణు, బిజెపి నాయకులు నాకిరేకంటి వీరభద్రమ్, పాలెపు రాము, గుర్రాల నాగేందర్, కటారి కొండల్ రావు, గదిల నరేష్, సోడె ధర్మేందర్, తదితరులు ఆహార పట్నాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెరీండా పై పొంగులేటి...

## స్కూటీలో ఆర్ ఆర్ ఆర్

- ఖమ్మం రూరల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన





**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్:** హెండా యూనికార్న్ ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నడుపుతూ.... స్కూటీలో ఆర్ ఆర్ ఆర్ వెనకాల కూర్చుని ఎడతెరిపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు అతలకుతాలమైన ఖమ్మం రూరల్ మండల వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఉదయం పర్యటించారు. మండలంలోని నాయుడుపేట, జలగంనగర్, సాయి ప్రభాత్ నగర్ -1,2, టెంపుల్ సిటీ, పెద్దతండా, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలను సందర్శించారు. బాధితులను ఓదార్చారు. కొంతమంది మహిళలు వారి ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఖచ్చితంగా బాధితులందరినీ ఆదుకుంటామని, ఏ ఒక్కరికి ఇబ్బందులు కలిగించబోమని మంత్రి పొంగులేటి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

## వరదబాధితులకు అండగా డా.కావ్య హాస్పిటల్స్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం వరద బాధితులకు కావ్య హాస్పిటల్స్ ఖమ్మం ఎండీ, సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి,చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి సిబ్బంధి ఉచిత ఔషధం మరియు ఆహారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డా. కావ్య మాట్లాడుతూ... వరదబాధితులకు అండగా గత సంవత్సరం కూడా తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో మందులు, భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వరదల తరువాత అంటు వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డా. కావ్య సూచించారు. ఈ సందర్భంగా పలువురికి మందులు, భోజన ప్యాకెట్లు అందజేశారు.

# ద్విచక్ర వాహనం రోడ్డు డివైడర్ని ఢీకొని వ్యక్తి మృతి

- విషాదంలో సీతానగరం గ్రామం





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాద వశాత్తు రోడ్డు డివైడెడ్ని ఢీకొని తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన భద్రాచలం పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిం ది. ఈ సంఘటనకు సంబంధిం చి మృతుని కుటుంబీకులు అందించిన వివరాల ప్రకారం దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన పూనం హరిబాబు( 41 ) అనే ఆదివాసి గిరిజన వ్యక్తి గత కొంతకా లంగా హైదరాబాదు నగరం లో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు కాగా తన స్వగ్రామం లో తన బంధువులకి సంబంధించిన దశదినకర్మల కార్యక్రమానికి ఆదివారం హాజరయ్యాడు. ఆ కార్యక్రమాన్ని ముగించుకున్న ఆయన ఆదివారం రాత్రి తిరిగా హైదరాబాదు వెళ్లిపోవ డానికి ప్రయాణమై భద్రాచలం వరకు వెళ్ళాడు ఇటీవల గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో నగరంని వరద నీరు ముంచెత్తడంతో రోడ్లన్నీ జలమయమై బస్సులు రాకపోకలే కాక రైళ్ల రాకపోకలు కూడా నిలిచిపోవడంతో ఆ ప్రయాణం కాస్త వాయిదా పడింది దీంతో తమ పిల్లల కోసం భద్రాచలం లోనే గత కొంతకాలంగాన పూనెం హరిబాబు కుటుంబం నివాసముంటు ఒడగా ఆదివారం రాత్రి సోమవారం పదిన్నర గంటల సమయంలో తన భార్య వద్దకు వెళ్లి స్కూటర్ తాళాలు ఇవ్వమని పని ఉంది బయటకు వెళ్లి వస్తానని అడగడంతో ఇంత రాత్రివేళ ఏం పని ఉంటుంది బయట వాతావరణం బాగోలేదు రేపు ఉదయం వెలుదురులే గాని అని భార్య వారించబోయింది మారే మాట వినని హరిబాబు భార్యతో వాదన పెట్టి మరి స్కూటర్ ని తీసుకుని బయటకు వచ్చాడు భద్రాచలం లోనే నివాసముంటున్న తన మేనమామ కుమారుడైన కొమరం నవీన్ వద్దకు వెళ్లి బయటకు వెళ్లే వద్దాం తనతో రమ్మని అడుగగా బాగా రాత్రి అయింది ఇంటికి వెళ్ళమని ఆ యువకుడు తెలిపాడు. దీంతో అక్కడనుండి స్కూటర్ తో బయటకు వచ్చిన బాబు ఆ రాత్రి సమయంలో తన స్వగ్రామమైన సీతానగరం గ్రామం వచ్చేందుకు కి వెళ్లే జంక్షన్ రోడ్డు దాటి ప్రమాదవశాత్తు రోడ్డు డివైడర్ ని బలంగా ఢీకొట్టాడు హరిబాబుకి తలకి తీవ్రమైన గాయమై తీవ్రంగా రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు కాగా అటువైపుగా వెళ్లే కొందరు రక్తపు మడుగులో ఉన్న హరిబాబుని చూసి గడ్డం సాయ ఆటో కార్మికుడు తన ఆటపై హుటాహుటిన భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేస్తుండగా హరిబాబు మృతి చెందాడు.

**హరిబాబు మరణంతో అనాధలైన భార్యా పిల్లలు**

భద్రాచలంలో ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పూనెం హరిబాబు అర్ధాంతరంగా తను చాలించగా ఆయన మరణంతో అనాధలయ్యారు ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న హరిబాబు తాను ఓ కంపెనీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా తాను పనిచేయగా వచ్చిన జీతం డబ్బులతో ఇటు కుటుంబాన్ని గడపడమే కాక అటు తమ పిల్లల్ని కూడా ప్రైవేట్ చదువులు చదివిస్తున్నాడు ఈ క్రమంలో ఈ ప్రమాద రూపంలో హరి బాబును కోల్పోగా ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళింది హరిబాబుకు భార్య ముగ్గురు పిల్లలు ఉండగా భద్రాచలం గురుకుల పాఠశాలలో చదువుతుండగా భద్రాచలం ప్రైవేట్ పాఠశాలలు చదువుతున్నారు హరిబాబు తప్ప ఆ కుటుంబానికి మరో పెద్దదిక్కు లేదు దీంతోపాటు ఆ కుటుంబం గడవడానికి మరో మార్గం కూడా లేదు తెలిసి తెలవని వయసు ఆ పసి పిల్లలది తండ్రి చనిపోయాడని కూడా తెలవని పరిస్థితి తన తండ్రి నిద్రిస్తున్నాడనే అమాయకత్వం వారిది. బస్సులు, రైళ్లు రాకపోకలు జరిగివున్నా,స్కూటీ తాలాలు విప్వనని తాను వారించి నప్పుడు నామాట విని వున్నా ఇంత గోరం జరిగేది కాదని మృతుని భార్య తిరపతమ్మ వాపోతు కన్నీరు మున్నీరు అయ్యింది. మృతుని భార్య తిరుపతమ్మ భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. ద్విచక్ర వాహన ప్రమాదంలో పూణెం హరిబాబు మరణించాడు అన్న వార్త తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు కుటుంబీకులను ప్రమాద వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతిని భారీగా తిరుపతమ్మ ఎమ్మెల్యేను చూసి బోరున విలపించగా ఓదార్చిన ఆయన ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని సహాయాలు అందేలా చూస్తానని ఆ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా తన వంతు కృషి చేస్తానని ఆమెకు తెలుపుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్‌కి ఘన నివాళులు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రం లక్ష్మి నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం బాలాజీ మాట్లాడుతూ వైయస్సార్ పరిపాలన సువర్ణ యుగముగా ప్రజలందరికీ మన్ననలు పొందినదని, ఆరోగ్యశ్రీ 108, రెండు రూపాయలకు కిలో బియ్యం, జల యజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, అనేక పథకాలు వైయస్సార్ ద్వారానే ప్రజలకు అందాయని అన్నారు.

# డ్వాక్రా మహిళల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

- ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీతామహాలక్ష్మి డిమాండ్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన విధంగానే డ్వాక్రా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు డి సీత మహాలక్ష్మి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములకపాడు యలమంచి సీతారామయ్య భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ మాజీ సర్పంచ్ పూనేం కనకదుర్గ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీత హమాలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఒంటరి మహిళలకు. వితంతువులకు. వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కేంద్రారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈనెల 12వ తేదీన జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ మహాసభ లో జిల్లా నాయకురాలు ఎన్. లీలావతి, మచ్చా రామదేవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గౌతమి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మిడియం జయ, మడివి విజయలక్ష్మి, శ్వేత, అలివేలి, మడకం లక్ష్మి, కొమరం భద్రమ్మ, నాగమణి, సోయం సావిత్రి, సోంది కమల, సుభద్ర, జ్యోతి, సంధ్య, సుశీల, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో భారీ వర్షాలకు అల్లకల్లోలమై వరద ముంచెత్తిన లడకబజార్ ప్రాంతంలో మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పారు. వరద నీటితో మునిగిపోయిన ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి ప్రజలు అధైర్య పడొద్దు అని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని తెలియజేశారు. రైల్వే మోరి ప్రాంతంలో ఇల్లు కృంగిపోవటంతో చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లడక్ బజార్లో చిన్నపాటి వర్షం కురిసిన ఇళ్లల్లోకి నీరు ముంచేత్తుతుందని మల్లు భట్టి విక్రమార్క దూరదృష్టితో 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూపకల్పన చేస్తున్నారన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడొద్దు అని త్వరలోనే మధిర పట్టణం రూపురేఖలు మార్చి మోడల్ సిటీగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, కర్నాటి రామారావు, మునుగోటి వెంకటేశ్వరరావు, షేక్ జహంగీర్, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు,మైలవరపు చక్రి, షేక్ బాజీ, బిట్రా ఉద్దండయ్య, నిడమనూరు వంశీకృష్ణ తదితరులు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు.

## వరద బాధితులకు బాసటగా నిలవండి: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వరదల తాకిడికి పలు ప్రాంతాలు నీట మునిగాయని, తద్వారా జనజీవనం స్తంభించిపోయిందని ఆయన పేర్కొన్నారు. పలు ఇళ్లలో నిత్యవసర వస్తువులు, ఇంటి సామాగ్రి, ఎలక్ట్రిక్ పరికరాలు, ద్విచక్ర వాహనాలు, కార్లు కొట్టుకుపోయి తీవ్ర ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. నష్టపోయిన బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలా ఆదుకోవాలని అలానే పునరావాస ఏర్పాట్లను చేయాలని ఆయన కోరారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టి, బాధితులకు ఆహారం, నీరు, మందులు వంటి అవసరాలను తక్షణం అందించి వారికి బాసటగా నిలవాలని సూచించారు. అనంతరం, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు, ప్రతి కుటుంబానికి నష్టపరిహారం కోసం అంచనా వేయించాలని, వారందరికీ తగిన నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించటం తో పాటు వారికి తగిన పరిహారం అందించాలన్నారు. ఈ విపత్తు సమయంలో ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి, నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువ వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజన ముద్దు బిడ్డా " డా. అశ్విని పార్థివ దేహానికి నివాళులు అర్పించిన గిరిజన లంబాడీల( బంజారాల) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్..





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి వద్ద ఆకేరు లో వర్షంలో ప్రమాదవశాత్తు కారుతో పాటు మునిగిపోయి మరణించిన తండ్రి కూతుళ్లు వ్యవసాయ శాస్త్రవేత్త నునావత్ అశ్విని తండ్రి నునావత్ మోతిలాల్ మృతదేహాలకు గ్రామస్తులు బంధుమిత్రుల రోదనలతో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం గంగారాం తండా వారి స్వగ్రామానికి వెళ్ళి యువ వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజన ముద్దు బిడ్డా డా. అశ్విని నునావత్, తండ్రీ మోతీలాల్ నాయక్ ల పార్థీవ దేహాలను నమస్కరించి పూల మాలలతో నివాళు లు అర్పించిన గిరిజన లంబాడీల( బంజారాల) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ భగవంతుడు వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఈలాంటి ప్రకృతి వైపరీత్యాలు / వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మరణించిన ప్రతీ ఒక్కరికి 25 లక్షల ఎక్స్ గ్రేషియతో పాటు పేద గిరిజన కుటుంబాల 5 ఎకరాల పంట భూములు మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ గిరిజన కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని విన్నవించారు.

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఇలాంటి బాదాకరమైధ సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావు , సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్ , అశోక్ నాయక్,లెనిన్,మాజీ సర్పంచ్ మోతీలాల్, గణేష్ నాయక్ పలు పార్టీల, కుల సంఘాల నాయకుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గార్ల లో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం గార్లలో ఘనంగా నిర్వహించారు గార్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భుక్యా నాగేశ్వ రరావు, గార్ల మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కోల కుమార్ గౌడ్, లెనిన్, తోడేటి శ్రీను గౌడ్, పిల్లలమర్రి వీరస్వామి, ఇమ్రాన్, గంధసిరి వీరన్న, కాగితాల నరేందర్, నాగరాజు, యలమకంటి వెంకన్న, నాగభూషణం, అస్మత్, కొండ నాగేశ్వరరావు, మోత్కూరి మొగిలి పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వైఎస్ రాజ శేఖర్ రెడ్డి అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చేసి చూపించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడన్నారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి పథకాలు ఉన్నాయని రాజశేఖర్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడు అని పేద ప్రజల సంక్షేమానికి దోహదపడే పథకాలు ప్రవేశపెట్టేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, సురం శెట్టి కిషోర్, కోనా ధనికుమార్, తూమాటి నవీన్ రెడ్డి, దారా బాలరాజు, టివి రెడ్డి, ఇది అనీల్ కుమార్ నెహ్రూ, పాటిబండ్ల సత్యం బాబు, పారుపల్లి విజయ్, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, పులి బండ్ల చిట్టిబాబు, సిద్ధం శెట్టి సందీప్,గుర్రాల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నీట మునిగిన వరి, పత్తి పంటలను పరిశీలిస్తున్న అధికారులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలంలోని గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరి, పత్తి పంటలను, రుణమాఫీ సర్వేని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు యస్. విజయ చంద్ర. అధికారులు మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల నష్టాన్ని ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి తెలియజేస్తామని, రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని , షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత, అమృత, వంశీ కృష్ణ, సుష్మా మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.